


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 202 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మంగళవారం 2 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 202 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST TUE 2 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

### తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జనసేన సభకు అనుమతి నిరాకరణ
- పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు
- ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం
- నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న
- కక్ష సాధింపు చర్యల్లో భాగగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై

- మిగతా 2లో

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం



- మతపరమైన విభజనపై బీజేపీ నిలబడి ఉందన్న కూనంనేని
- తెలంగాణలో జైత్రయాత్ర చేయబోతున్నామని ఆ పార్టీ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా
- ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని సీపీఐ శ్రేణులకు పిలుపు

పెన్ పవర్ డెస్క్:సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బీజేపీపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ మతపరమైన విభజన, మతం అనే సౌధంపై నిలబడి ఉందని తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందంటూ ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే ఇక్కడ వారు కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం మాత్రం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

- మిగతా 2లో



## పవన్ కల్యాణ్ తెలంగాణలో సభ పెట్టుకోవచ్చు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై పన్నెండేళ్లు పూర్తయిన తర్వాత కూడా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బీఆర్ఎస్ పార్టీ కావాలనే

- మిగతా 2లో

## వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే

- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందన్న జనార్దన్ రెడ్డి
- కూటమి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- వైసీపీ నేతలకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని వ్యాఖ్య

- మిగతా 2లో



## తమిళనాడులో పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్యే

- తమిళనాడులో రాజకీయ పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్య మాత్రమేనని స్పష్టీకరణ
- తనది ప్రజలందరి ప్రభుత్వమని, రాష్ట్ర హక్కుల విషయంలో రాజీపడబోనని హామీ
- హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను ఖండిస్తూ, ప్రత్యర్థులపై విమర్శలు
- తాను ముఖ్యమంత్రిని కాదని, ప్రజలకు మొదటి సేవకుడినని వ్యాఖ్య
- తన వస్త్రధారణపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టిన విజయ్

- మిగతా 2లో





## చెట్టు నుంచి దింపిన తాజా కల్లు రుచి చూసిన చంద్రబాబు...

- కాకినాడ జిల్లాలో కల్లుగీత కార్మికుడి ఇంటికి వెళ్లిన సీఎం చంద్రబాబు
- పోలరపు సింహాచలం అనే కార్మికుడికి స్వయంగా పింఛను అందజేత
- కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలని అధికారులకు ఆదేశం
- గీత కార్మికుల కష్టాలు తెలుసుకుని తాటికల్లు రుచిచూసిన సీఎం

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతున్నారు. సోమవారం కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో పర్యటించిన ఆయన, కల్లుగీత కార్మికుడు పోలరపు సింహాచలం ఇంటికి స్వయంగా వెళ్లారు. ఆయనకు రావాల్సిన పింఛనును చేతికి అందించి ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా సింహాచలం కుటుంబ సభ్యులతో మాట్లాడిన సీఎం, వారి జీవన విధానం గురించి ఆరా తీశారు. అత్యంత శ్రమతో కూడిన కల్లుగీత వృత్తిలోని కష్టనష్టాలు, ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో, తమకు సొంత ఇల్లు లేదని సింహాచలం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. ఆ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం, తాటి చెట్టు నుంచి

- మిగతా 2లో

# కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

## తుని సభలో చంద్రబాబు ఫైర్

- తుని నియోజకవర్గంలో పేదల సేవలో సభ
- వైసీపీని ఏకిపారేసిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలన చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు
- నంద్యాలలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తేనని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.65,887 కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన కడుపు మంటతోనే రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలను ఏకిపారేశారు.

**సుపరిపాలన చూసి ఓర్వలేకే కుతంత్రాలు**

గత ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగించే ప్రయత్నంలోనే ఉందని చంద్రబాబు విమర్శించారు. "సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి గుండెపోటు

- మిగతా 2లో

## పారదర్శకతే లక్ష్యం.. టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు



- టీజీపీఎస్సీలో ఇకపై అన్ని పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగానే
- ఓఎంఆర్ కంటే కంప్యూటర్ విధానమే అత్యంత సురక్షితం అన్న చైర్మన్
- పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రం తయారు చేయవచ్చని వెల్లడి
- పారదర్శకత కోసం ప్రతి 2-3 నెలలకు మీడియా సమావేశం ఏర్పాటు
- అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని వ్యాఖ్య

- మిగతా 2లో



## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

- ముంబైలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో నారా లోకేష్ భేటీ
- ఏపీలో పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధిపై చర్చలు
- ఎయిర్‌ట్రంక్ సీఈఓతో సమావేశమై వైజాగ్‌కు ఆహ్వానం
- విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎయిర్‌ట్రంక్
- ఏపీకి ఐటీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పర్యటన

- మిగతా 2లో

## పవన్ ను ఎంత అణచివేస్తే అంత పైకిలేస్తాడు




- పవన్ సభకు హైదరాబాదులో అనుమతి నిరాకరణ
- కష్టపడి, వైఫల్యాల నుంచి పైకి వచ్చిన వ్యక్తి పవన్ అని నాగబాబు వ్యాఖ్య
- పవన్‌ను అణచివేయాలని చూస్తే అది ఆయనకే విజయంగా మారుతుందంటూ ట్వీట్
- పవన్ సాధించే విజయం సాధారణమైనది కాదని, చరిత్రగా నిలిచిపోతుందని ధీమా
- ప్రస్తుతం జరుగుతున్నది కూడా అదేనన్న నాగబాబు

- మిగతా 2లో

## ఏపీలో సహా వివిధ రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల

- దేశవ్యాప్తంగా 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ద్వైవార్షిక ఎన్నికలు
- బీహార్, కర్ణాటకలో శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికలు
- జూన్ 18న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ జారీ



- మిగతా 2లో




# లగ్జరీ సీఎం డీకే..!!

## చంద్రబాబు రికార్డు బ్రేక్, మూడో ప్లేసులో దళపతి

–కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు స్వీకరించడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ 3న డీకే కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సమయంలో డీకే లగ్జరీ లైఫ్ స్టైల్ పై సోషల్ మీడియాతోపాటు, పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్ నడుస్తోంది. రాజకీయాల్లో తనదైన వ్యూహాలతో 'ట్రబుల్ షూటర్'గా పేరొందిన డీకే స్టైల్ మెయింటెన్ చేయడంలోనూ కింగే అనిపించుకుంటున్నారు. ఆయన వాడే బ్రాండ్స్, వాటి ధరలు చూస్తే సామాన్యులకే కాదు, సెలబ్రిటీలకు సైతం మైండ్ బ్లాక్ అవుతోందని అంటున్నారు. ఙాశ్రీంశీ =ఘ్రుం – జనసేన సభకు అనుమతి నో ! మెడలోని స్కార్ఫ్ ధర రూ. లక్ష! కాబోయే ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఏ పబ్లిక్ మీటింగ్‌కు వచ్చినా, ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడినా ఆయన మెడలో ఒక స్కార్ఫ్ ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. అయితే అది ఏదో సాదాసీదా స్కార్ఫ్ అనుకుంటే పొరపాటే. అంతర్జాతీయ లగ్జరీ బ్రాండ్ అయిన 'లూయిస్ విట్టన్' కశ్మీర్ కలెక్షన్‌కు చెందిన ఆ స్కార్ఫ్ ధర అక్షరాల రూ. 1 లక్ష పైమాటేనని అంటున్నారు. ఇక ఆయన లైఫ్‌స్టైల్‌లో స్కార్ఫ్ మాత్రమే కాదు.. చేతికి పెట్టుకునే వాచీలు కూడా నెక్స్ట్ లెవెల్ అంటున్నారు. డీకే శివకుమార్ కలెక్షన్‌లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన లగ్జరీ వాచీలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయన ధరిస్తున్న 'కార్టియర్ శాంటోస్' వాచ్ ధర సుమారు రూ. 50 లక్షలు ఉంటుందని చెబుతున్నారు. అదేవిధంగా ప్రత్యేక సందర్భాల్లో ఆయన పెట్టుకునే 'రోలెక్స్ కాస్మోగ్రాఫ్' వాచ్ ధర దాదాపు రూ. 1 కోటి వరకూ ఉంటుందని సమాచారం.

డీకే' మోనోగ్రామ్ షర్టులు డీకే శివకుమార్ ధరించే వైట్ కుర్తాలు, షర్టులు కూడా సాదాసీదావి కావు అని చెబుతున్నారు. ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చి కుట్టించుకునే ఈ దుస్తుల కఫ్‌లు లేదా ఛాతీ భాగంపై 'ఎని' అనే అక్షరాలు చిన్నగా ఎంబ్రాయిడరీ చేసి ఉంటాయని అంటున్నారు. ఈ పర్సనల్ మోనోగ్రామ్ స్టైల్ ఆయన బ్రాండ్‌ను మరింత ఎలివేట్ చేస్తోందని చెబుతున్నారు. ఇక కేవలం లూయిస్ విట్టన్ మాత్రమే కాదు.. గూచీ, ఫెర్రాగామో, బర్‌బెర్రీ, ఫెండీ వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్ల క్యాష్మీర్ స్కార్ఫ్‌లను కూడా ఆయన వాడుతుంటారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, అత్యంత స్టైలిష్ పొలిటీషియన్‌గా పేరొందిన ఎస్.ఎమ్. కృష్ణ లగ్జరీ స్టైల్ చూసే డీకే కూడా ఈ బ్రాండెడ్ లైఫ్‌స్టైల్‌కు ఇన్స్పైర్ అయ్యారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

దేశంలోనే అత్యంత ధనిక సీఎం! అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఙాణ=) గణాంకాల ప్రకారం.. డీకే శివకుమార్‌కు రూ. 1,400 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి. ఈ భారీ ఆస్తులతో ఆయన దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించబోతున్నారు. డీకే శివకుమార్ తన ఆస్తులతో అత్యంత ధనిక సీఎంగా తొలి స్థానం ఆక్రమిస్తుండగా, ఇప్పటివరకు ధనిక ముఖ్యమంత్రిగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు రెండో స్థానానికి దిగిపోతున్నారు. ఇప్పటివరకు రూ. 931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత ధనిక సీఎంగా చంద్రబాబు ఉండేవారు. ఇక రాజకీయాల్లోకి వచ్చిన తొలి ప్రయత్నంలోనే సీఎం పీఠాన్ని దక్కించుకున్న కోలీవుడ్ స్టార్ విజయ్.. రూ. 648 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు.

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం

- మొదటి పేజి తరువాయి

దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, అందువల్ల సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల వ్యూహాన్ని ప్రకటిస్తూ, పొత్తులు ఉంటే కనీసం 5 స్థానాల్లో, లేనిపక్షంలో కనీసం 15 నియోజకవర్గాల్లో పోటీ చేసేలా పార్టీ సన్నద్ధం కావాలని కూనంనేని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో బలమైన 40 నియోజకవర్గాలను గుర్తించామని, అక్కడ ఆగస్టు 6 నుంచి 15 వరకు ప్రత్యేక పాదయాత్రలు చేపడతామని వెల్లడించారు. ఈ యాత్రల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో పాటు స్థానిక సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్తామన్నారు. అలాగే ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా జూన్ 4న, ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై జూన్ 15న ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని, సెప్టెంబర్ 28న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.

## ఏపీలో సహా వివిధ రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 27 రాజ్యసభ స్థానాలు, మూడు రాష్ట్రాల్లోని శాసనమండలి స్థానాల భర్తీకి ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో సోమవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది.

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 8 చివరి తేదీ. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి జూన్ 11 వరకు గడువు ఉంటుంది. జూన్ 18న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు.

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, మిజోరాం రాష్ట్రాల్లో మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. వీటితో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు.

ఇక శాసనమండలి ఎన్నికల విషయానికొస్తే, బీహార్‌లో 9, కర్ణాటకలో 7 స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. అలాగే బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామాతో ఖాళీ అయిన ఒక ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరగనుంది.

# కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

- మొదటి పేజి తరువాయి

డ్రామా ఆడారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి కోడికత్తి, గులకరాయి నాటకాలతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా వారి బుద్ధి మారలేదు" అని మండిపడ్డారు.ఇటీవల జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ వైసీపీ కుట్రలను ఆయన ఎండగట్టారు. "పరామర్శకు వెళుతూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లో పడేశారు. ఇటీవల కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి మాపై హత్యాయత్నం డ్రామా ఆడారు. అంతకుముందు పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి ప్రమాదంలో చనిపోతే, దాన్ని కూడా మాకు అంటగట్టాలని చూశారు. సీసీకెమెరాలతో ఈ కుట్రలు బట్టబయలయ్యాయి. సాక్షాత్తు తిరుమల కొండపై సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లు పడేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారు. కడపలో పెద్ద దస్తగిరిని ఆస్తుల వివాదంలో వైసీపీ వారే హత్య చేసి, టీడీపీపై నెపం మోపజూశారు. చివరికి నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది కూడా వైసీపీ కార్యకర్తే. అందుకే ఆ వార్తను సాక్షి పత్రికలో రాయలేదు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి వైసీపీ సన్మానాలు చేసింది. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయం" అని చంద్రబాబు హెచ్చరించారు.

**విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి**

జూన్ 4వ తేదీ రాష్ట్ర చరిత్రలో విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలనలో ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం పోయింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా, పెన్షన్లను రూ.1,000 పెంచి రూ.4,000 చేశాం. దివ్యాంగులకు రూ.6,000, ఆరోగ్య పెన్షన్లను రూ.10,000, రూ.15,000కు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద అందించాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు," అని చంద్రబాబు వివరించారు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం తప్ప, ప్రజల కష్టాలు తెలియవని, అందుకే ప్రతీ నెలా ఒకటో తేదీన నేరుగా ప్రజల వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

**సంక్షేమంతో పాటు ఉపాధి, అభివృద్ధి**

సంక్షేమంతో పాటు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తూనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. పీఎం సేతు కింద ఏటా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తాం. కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరించాం. ఎన్నో ఏళ్ల కల అయిన విశాఖ రైల్వే జోన్ కూడా సాకారమైంది" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువను జూలైలోగా పూర్తి చేసి విశాఖకు నీరందిస్తామని హామీ ఇచ్చారు.

**ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చి నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తెస్తున్నాం. 'సంజీవని' పేరుతో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం," అని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెడతామని, శ్రీకాకుళం, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు.

**దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు**

సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకే 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా నిలుస్తున్న 'బంగారు కుటుంబాల'తో ఆయన మాట్లాడారు. అనంతరం, వేదిక వద్దకు వచ్చిన ఓ దివ్యాంగ అభిమానిని ఆప్యాయంగా పలకరించి, అతని భుజంపై చేయి వేసి ఫొటో దిగారు. అతనికి ప్రభుత్వ సహకారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పవన్ ను ఎంత అణచివేస్తే అంత పైకిలేస్తాడు

జనసేన పార్టీ ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ కొణిదెల నాగబాబు తన తమ్ముడు, జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఆసక్తికరమైన, భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ రాజకీయ ప్రయాణాన్ని ఉద్దేశించి ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా నాగబాబు తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, "అదృష్టం అందరినీ వరించదు. కొందరు నిరంతరం శ్రమించి, వైఫల్యాలను చవిచూసి, వాటి నుంచే మళ్లీ పైకి లేచి విజయాన్ని సాధిస్తారు. అలాంటి విజయం సాధారణమైనది కాదు... అది ఒక చరిత్ర అవుతుంది. పవన్ కల్యాణ్ కథ అదే" అని పేర్కొన్నారు. "అధికార పక్షం లేదా ప్రత్యర్థులు ఆయన్ను అణచివేయాలని ప్రయత్నించినప్పుడు, అది ఆయనకు అతిపెద్ద విజయంగా మారుతుంది. ప్రస్తుతం జరుగుతున్నది కూడా ఇదే" అని నాగబాబు వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిళ్లను, సవాళ్లను పవన్ కల్యాణ్ తన విజయానికి సోపానాలుగా మార్చుకుంటారనే విశ్వాసాన్ని నాగబాబు వ్యక్తం చేశారు. తమ్ముడి రాజకీయ ప్రస్థానంపై ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి.రేపు (జూన్ 2) పవన్ సభకు హైదరాబాదులో అనుమతి నిరాకరణ ఎదురైన నేపథ్యంలో నాగబాబు తాజా పోస్టు ప్రాధాన్యత సంతరించుకుంది.

## పవన్ కల్యాణ్ తెలంగాణలో సభ పెట్టుకోవచ్చు

- మొదటి పేజి తరువాయి

వైషమ్యాలు రెచ్చగొడుతోందని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలంగాణలో సభలు నిర్వహించుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా సభలు పెట్టుకునే హక్కు అందరికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే సభల పేరుతో తెలంగాణను కించపరిచేలా మాట్లాడితే మాత్రం తాము చూస్తూ ఊరుకునేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

నిన్న మొన్నటి వరకు వైసీపీ అధినేత జగన్ తో కలిసి కేసీఆర్ చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. నాడు ఏపీ ఎన్నికల్లో జగన్ వ్యతిరేకులను ఓడించడానికి కేసీఆర్ అన్ని విధాలుగా తెరవెనుక సహాయం చేశారని, అలాంటి వ్యక్తులు ఇప్పుడు తెలంగాణ ఆత్మగౌరవం అంటూ నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎండగట్టారు.

రాబోయే ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో అధికారంలోకి వచ్చేది ముమ్మాటికీ తమ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల కంటే తమ ప్రభుత్వమే ప్రజా సంక్షేమంలో ముందుంటుందని జోస్యం చెప్పారు.

పవన్ కల్యాణ్ హైదరాబాద్ సభను వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ నేతలకు ఆయన కొన్ని సూటి ప్రశ్నలు సంధించారు. గతంలో ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయలేదా అని ప్రశ్నించిన యెన్నెం.. స్వయంగా కేసీఆర్ తన కుమారుడికి ఎన్టీఆర్ పై ఉన్న అభిమానంతోనే కేటీఆర్ అని పేరు పెట్టుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి నేపథ్యం ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా దిగజారుడు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

# తమిళనాడులో పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్యే

తమిళనాడులో రాజకీయ పోరు ఇకపై టీవీకే, డీఎంకే మధ్య మాత్రమేనని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ అన్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత సోమవారం తొలిసారిగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కుటుంబ రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడారని ఆయన వ్యాఖ్యానించారు.

తన పాలన ప్రజలందరి కోసం ఉంటుందని, రాష్ట్ర హక్కులు, లౌకికవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోమని హామీ ఇచ్చారు. "రాజకీయంగా చెబుతున్నా, ఇప్పుడు పోటీ కేవలం రెండు పార్టీల మధ్యే. ఒకటి డీఎంకే, మరొకటి టీవీకే. మధ్యలో ఇంకెవరికీ పాత్ర లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. తమ పార్టీపై వస్తున్న హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను ఖండించిన విజయ్, అధికారం కోల్పోయిన డీఎంకే, అన్నాడీఎంకేలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.

"ఇన్నేళ్లుగా మిమ్మల్ని మోసం చేస్తున్న వారిని కాదని, మీ కోసం పనిచేయడానికి వచ్చిన మీ విజయ్‌ను, మీ అన్నను, మీ తమ్ముడిని ముఖ్యమంత్రిగా కాదు, మీ మొదటి సేవకుడిగా ఎన్నుకున్నారు" అని అన్నారు. తాను అధికారంలోకి వచ్చి కొద్ది వారాలే అయినా, ఆరు నెలలు మౌనంగా ఉంటామని చెప్పిన వాళ్లు ఆరు రోజులు కూడా ఆగలేకపోయారని విమర్శించారు. చివరగా, తాను సూట్ ధరించడంపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, సూట్ ఎందుకు వేసుకోకూడదని ప్రశ్నించారు.

## పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ... తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ

- మొదటి పేజి తరువాయి

జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని పార్టీ వర్గాలు ఆరోపించాయి.

వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందని ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి, శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని, కూటమి కార్యకర్తలు వైసీపీ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా ముదిగేడులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహంపై దాడి చేసింది వైసీపీ కార్యకర్త జంబులయ్యేనని మంత్రి స్పష్టం చేశారు. తాము వైసీపీ మద్దతుదారులమంటూ అతని భార్య వీడియో విడుదల చేసిందని, స్థానిక వైసీపీ కార్పొరేటర్ శేషయ్యే తమకు ఉద్యోగం ఇప్పించారని ఆమె స్వయంగా అంగీకరించిందని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఈ కుట్రలో తెలుగుదేశం పార్టీని ఇరికించేందుకు వైసీపీ ప్రయత్నించిందని ఆయన మండిపడ్డారు. 1995లో చంద్రబాబు సీఎం అయినప్పటి నుంచే ఫ్యాక్షనిజంపై ఉక్కుపాదం మోపారని ఆయన గుర్తుచేశారు. గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు పడిపోయిన ఆ గొడ్డలి పార్టీ నాయకులకు తమ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎండగట్టారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముంబైలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమయ్యారు.ముంబైలోని వర్షా బంగ్లాలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. లోకేష్ ఆయనకు తిరుమల శ్రీవారి ప్రతిమ, మంగళగిరి శాలువా బహూకరించగా, ఫడ్నవీస్ గణేశుడి విగ్రహాన్ని అందజేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక అంశాలు, ఏపీలో పెట్టుబడులు, వ్యాపార అనుకూల విధానాలు, విద్యా సంస్కరణలపై వారు చర్చించుకున్నారు.లోకేష్ తన ముంబై పర్యటనలో, ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో లోకేష్ సమావేశమై విశాఖపట్నం ప్రాధాన్యతను వివరించారు. వైజాగ్‌ను ఐటీ, ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. విశాఖలో కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ఎయిర్‌ట్రంక్‌ను లోకేష్ ప్రత్యేకంగా కోరారు.

లోకేష్ ప్రజెంటేషన్, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎయిర్‌ట్రంక్ సీఈఓ సానుకూలంగా స్పందించారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు అవకాశాలను తీవ్రంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఐటీ రంగంలోకి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా లోకేష్ ఈ పర్యటనలు చేపడుతున్నారు.

## పారదర్శకతే లక్ష్యం.. టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీ ఎస్సీ) నిర్వహించే అన్ని నియామక పరీక్షలను ఇకపై కంప్యూటర్ ఆధారిత విధానంలోనే (సీబీటీ) నిర్వహిస్తామని చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా నియామక ప్రక్రియలో మరింత భద్రత, పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో నియామక పరీక్షల నిర్వహణకు కంప్యూటర్ ఆధారిత విధానమే అత్యుత్తమ మార్గం. సంప్రదాయ ఓఎంఆర్ విధానంతో పోలిస్తే ఇది ఎంతో సురక్షితమైనది. పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రాన్ని సిద్ధం చేసే వెసులుబాటు ఉంటుంది" అని వివరించారు. కమిషన్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, అభ్యర్థుల్లో విశ్వాసం నింపేందుకు సాంకేతికతను వాడుకుంటున్నామని తెలిపారు.

అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలివ్వడం సాధ్యం కాదని, అందుకే పోటీ పరీక్షల్లో కొందరికి నిరాశ తప్పదని ఆయన అన్నారు. కమిషన్‌పై వచ్చే నిరాధార విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారదర్శకతను పెంచే ఉద్దేశంతో ఇకపై ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.

## చెట్టు నుంచి దింపిన తాజా కల్లు రుచి చూసిన చంద్రబాబు...

- మొదటి పేజి తరువాయి

కల్లు తీసే విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. గీత కార్మికులు అప్పుడే తీసిన తాజా తాటి కల్లును రుచి చూశారు. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను, ఫొటోలను ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. పేద ప్రజల సంక్షేమమే తన ప్రభుత్వ లక్ష్యమని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

## ఆడారి సురేంద్రకు మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 01:**సీనియర్ జర్నలిస్టు, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యుడు ఆడారి సురేంద్ర ను కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు పరామర్శించారు. ఆడారి సురేంద్ర ఇటీవల కాలంలో వెన్నుముక సంబంధించినఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు, విషయం తెలుసుకున్న రాజబాబు సురేంద్ర నివాసానికి వెళ్లి పరామర్శించడమే కాకుండా, సురేంద్ర ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల ఓబీసీ అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ తోపాటు ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులు మూరా చంటిబాబు, మద్రా చిట్టిబాబు, కొండ్రు సత్యనారాయణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# వైసీపీ కుట్రలను ప్రజలు గమనించాలి






- సుపరిపాలనను అడ్డుకునేందుకు ప్రతిపక్షాల కుతంత్రాలు: సీఎం చంద్రబాబు
- తుని చామవరంలో 'పేదల సేవలో' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగం

**తుని/కాకినాడ జూన్ 1 పెన్ పవర్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుంటే, వైసీపీ నేతలు కుట్రలు, కుతంత్రాలతో అడ్డంకులు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. ప్రజల్లో విద్వేషాలు రగిల్చేందుకు వైసీపీ అడుగడుగునా వివాదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని మండలం చామవరంలో సోమవారం నిర్వహించిన "పేదల సేవలో -- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ" కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

### సంక్షేమంలో ప్రజా ప్రభుత్వానికి సాటి లేదు

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, అయినప్పటికీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచిందని సీఎం తెలిపారు. దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, ప్రత్యేక ఆరోగ్య పెన్షన్లను రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు పెంచినట్లు చెప్పారు.

2024 జూలై నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 62.34 లక్షల మందికి రూ.2,729 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ నెల కొత్తగా 5,606 మందికి స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

### ఉద్యోగాలు, పెట్టుబడులే లక్ష్యం

రాష్ట్రంలో యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా పరిశ్రమలను తీసుకొస్తున్నామని సీఎం తెలిపారు. రాబోయే 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.

కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్రాజెక్టు, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.

### పీఎం సేతుతో యువతకు నైపుణ్యాభివృద్ధి

యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు పీఎం సేతు కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది 25 వేల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణతో పాటు విశాఖ రైల్వే జోన్ కలను కూడా సాకారం చేశామని పేర్కొన్నారు.

### ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

విద్య, వైద్యం రంగాల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చెప్పారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ, 'సంజీవని' డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని పర్యవేక్షించే విధానం అమలు చేయనున్నట్లు వివరించారు.

### పేదరిక నిర్మూలనే పీ-4 లక్ష్యం

పేదరికం లేని సమాజ నిర్మాణమే పీ-4 కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి తెలిపారు. బంగారు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రతి కుటుంబంలో విద్య, ఉపాధి అవకాశాలు పెరగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమం అనంతరం వివిధ శాఖల స్టాళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి, వ్యవసాయం, ప్రకృతి సేద్యం, ఉద్యాన పంటల అభివృద్ధిపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్న మురళీకృష్ణంరాజు

--ఒమ్మంగి,ధర్మవరం గ్రామాల్లో పలువురికి పరామర్శలు



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, జూన్ 01:**ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి.మురళీకృష్ణంరాజు సోమవారం ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి,ధర్మవరం గ్రామాల్లో పర్యటించి ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఒమ్మంగి గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన ఓరుగంటి సత్యనారాయణ (దొర) కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళీకృష్ణంరాజు వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన అర్జంపూడి చంటిబ్బాయి భార్య వరాలమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే ధర్మవరం గ్రామంలో సర్పంచ్ బెంతుకుర్తి సుశీల భర్త,వైఎస్సార్‌సీపీ నేత బెంతుకుర్తి అబ్బాయి మృతి పట్ల సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ తరపున అండదండలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు,ముమ్మిడి వీరబాబు,తోలేటి శేఖర్,గంటా లచ్చబాబు (బుజ్జి), సుంకర తమ్మారావు,గంటా చిట్టిబాబు,నార్లంక వెంకన్నబాబు,దారా నూకరాజు,మిత్తన వీరబాబు,సుంకర రాంబాబు, అర్జంపూడి రాంబాబు,వారా బాలరాజు,కోలా తాతబాబు, జువ్వల దొరబాబు,దాడి పుత్తయ్య,రాపా అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుడి ఇంటికి వెళ్లిన సీఎం చంద్రబాబు

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

- ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేసి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చట
- తాటి చెట్టు నుంచి తీసిన తాజా కల్లును రుచి చూసిన ముఖ్యమంత్రి

**కాకినాడ/తుని, జూన్ 1 పెన్ పవర్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో మమేకమయ్యారు. కార్యక్రమం అనంతరం స్థానిక కల్లుగీత కార్మికుడు సింహాచలం నివాసాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారుడైన సింహాచలానికి ముఖ్యమంత్రి స్వయంగా రూ.4,000 పింఛన్ అందజేశారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సింహాచలం మనవడిని ప్రేమగా ముద్దాడుతూ కుటుంబంతో కొద్దిసేపు ముచ్చటించారు.

### కల్లుగీత వృత్తిపై ఆరా

కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రస్తుతం తాను ఆరు తాటి చెట్ల నుంచి కల్లు గీస్తున్నానని సింహాచలం ముఖ్యమంత్రికి



వివరించారు. ఈ సందర్భంగా కల్లుగీత విధానం, వృత్తిలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా వివరించారు.

### తాటి చెట్టు ఎక్కి కల్లు తీసిన ముసలయ్య

సింహాచలం మేనల్లుడు ముసలయ్య తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. తాటి చెట్టుపై నుంచి తాజాగా తీసుకొచ్చిన కల్లును ముఖ్యమంత్రి పరిశీలించి, సంప్రదాయ కల్లుగీత విధానంపై ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు.



### తాజా కల్లును రుచి చూసిన సీఎం

కార్మికుల జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకునే క్రమంలో తాటి చెట్టు నుంచి తీసిన తాజా కల్లును ముఖ్యమంత్రి చంద్రబాబు రుచి చూశారు. గ్రామీణ వృత్తులను పరిరక్షించడంతో పాటు కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనతో చామవరం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొనగా, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు.

# మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు



**కాట్రేనికోన పెన్ పవర్ జూన్ 1:**గ్రామాల్లో మలేరియా నివారణకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టిన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ కొప్పిశెట్టి రామ మోహన్ రావు తెలిపారు,పల్లంకుర్రు ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా నివారణా మాసోత్సవాల సందర్భంగా డీఎంహెచ్‌వో దుర్గారావు దొర,జిల్లా మలేరియా నివారణ అధికారి కె ఎన్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గా ఉంటే దోమల నిర్మూలనతో మలేరియా నివారణకు
దోహద పడుతుందన్నారు, ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని,ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించామని వైద్యాధికారి పి.నీలిమా తెలిపారు.గ్రామాల్లో జ్వర లక్షణాలున్న వారికి వెంటనే వైద్య పరీక్షలు చేయాలని సిబ్బందిని ఆదేశించా
మన్నారు.ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్,వైడూర్యం, నాగేంద్ర,శ్రీనివాస్, వెంకట్రావు,ఫణి కుమార్,సూరిబాబు, అనూరాధ,భారతి, సుమిత్ర,ఆశ కార్యకర్తలు తదితరులున్నారు.

# ఎన్టీఆర్ సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో అర్హుల కళ్ళల్లో ఆనంద ఉత్సవాలు

- చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం ఒకటవ తేదీనే పెన్షన్ల పంపిణీ
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 1:**ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీతో అర్హులైన లబ్ధిదారు కళ్ళలో ఆనందాలు కనపడుతున్నాయని జగ్గంపేట ఎమ్మెల్యే మరియు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, టి డి పి ప్యాలెట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం మండలంలో కే గోపాలపురం, ఎన్టీరాజాపురం గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటవ తేదీన క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను అందిస్తుంది అన్నారు. దాంతో లబ్ధిదారులు కుటుంబ సభ్యులపై ఎవరిపైన ఆధారపడకుండా దర్జాగా జీవించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరం లో లబ్ధిదారులకు పెన్షన్ అందజేసి ప్రారంభించామన్నారు. అలాగే ప్రతి నెల తాను నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీ చేస్తున్నామన్నారు. దాన్లో భాగంగానే ఈరోజు లబ్ధిదారు ఇళ్లకు వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, మరియు గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కంటిపూడి సత్యనారాయణ (సత్తిబాబు) ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, జీను మణిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, కేతినబాబి, పరిమి రాజు, బూసి బాబు, పైలా వెంకన్న, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 1:** కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి, పారదర్శకతతో పాలన సాగిస్తోందని, దీనికి నిదర్శనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఒక నియోజకవర్గంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు అందిస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. సోమవారం జగ్గంపేట మండలంలోని జగ్గంపేట, నరేంద్రపట్నం, గొల్లలగుంట గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తుని నియోజకవర్గంలోని చామవరంలో పెన్షన్ పంపిణీ ప్రారంభించారని తాను నాలుగు మండలాల్లో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి.. భక్తుల కోసం రూ.32 లక్షల ఉచిత బస్సు ప్రారంభం

**రూ.91.45 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం.. వాడపల్లి అభివృద్ధికి ప్రభుత్వం, దాతల సమిష్టి కృషి: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 1**:కోనసీమలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించే దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. భక్తుల రాకపోకలను సులభతరం చేయాలనే లక్ష్యంతో కెనరా బ్యాంక్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా అందించిన రూ.32 లక్షల విలువైన ఉచిత బస్సును సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, పాలకమండలి సభ్యులు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బస్సును ప్రారంభించి భక్తులకు అంకితం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాడపల్లి క్షేత్రం నేడు "కోనసీమ తిరుమల"గా విశేష ఖ్యాతిని సంపాదించుకుంటోందన్నారు. దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు దాతలు, సేవా సంస్థలు అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దేవస్థానం పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని అభినందించారు.

దేవస్థానం అభివృద్ధిలో భాగంగా సంస్థ రూ.70 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ముందుకు వచ్చిందని తెలిపారు. అలాగే మరో దాత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. భక్తులకు నిత్య అన్నదానం మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్, భారతీయ విద్యా భవన్ సంయుక్తంగా రూ.1.50 కోట్ల వ్యయంతో సెంట్రలైజ్డ్ కిచెన్, టేబుల్స్ తదితర సదుపాయాలను సమకూరుస్తున్నట్లు వెల్లడించారు.వాడపల్లి దేవస్థానం విస్తరణలో భాగంగా ఇప్పటికే శ్రీనివాసం-1 పనులు చేపట్టామని, శ్రీనివాసం-2 నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానాలు సహకారం కోరుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ విషయాన్ని నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా సానుకూల స్పందన లభించిందని చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే రూ.91.45 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వీటిలో కేశఖండనశాల వద్ద రూ.4.85 లక్షలతో నిర్మించిన తాత్కాలిక షెడ్డు, తాత్కాలిక అన్నదానశాల వద్ద రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన క్యూ లైన్ జీఐ ఫ్రేములు, అర్చక క్వార్టర్స్ వెనుక భాగంలో రూ.4.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో నిర్మించిన ద్విచక్ర వాహనాల పార్కింగ్ షెడ్ ఉన్నాయి.అదేవిధంగా రూ.10 లక్షలతో రూ.50 ప్రత్యేక దర్శన క్యూ లైన్ వద్ద ఏర్పాటు చేసిన జీఐ ఫ్రేములు, సర్వే నంబర్ 7/1ఏలో షాపుల కోసం రూ.9.80 లక్షలతో నిర్మించిన జీఐ షెడ్లను కూడా ప్రారంభించారు. ఈ పనులన్నీ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు దేవస్థానం పరిసరాల అభివృద్ధికి దోహదపడతాయని అధికారులు తెలిపారు.భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, దేవస్థానం, దాతలు కలిసి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వాడపల్లి క్షేత్రాన్ని రాష్ట్రంలోనే




ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఈవో వెంకట రమణమూర్తికి ఘన వీడ్కోలు





**దేవస్థాన సేవలకు ప్రశంసల జల్లు**

**కొత్తపేట, పెన్ పవర్,జూన్ 1:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పళ్ళాలమ్మ వారి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారిగా సేవలందించిన భాగవతుల వెంకట రమణమూర్తి పదవీ విరమణ సందర్భంగా ఘన అభినందన సభ నిర్వహించారు.దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన,ఆలయ పరిపాలనలో పారదర్శకత, వివిధ ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో వెంకట రమణమూర్తి విశేష కృషి చేశారని సభలో పలువురు కొనియాడారు.ఆయన సేవలు దేవస్థాన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మద్దింశెట్టి ఆదినారాయణ మాట్లాడుతూ, దేవస్థానం అభివృద్ధికి వెంకట రమణమూర్తి అంకితభావంతో పనిచేశారని, భక్తుల మన్ననలు పొందారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు,ఆలయ
సిబ్బంది,ఆసాదులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొని వెంకట రమణమూర్తి శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు ప్రసంగించారు.

పదవీ విరమణ సందర్భంగా తనకు సహకరించిన ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది, భక్తులకు వెంకట రమణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.

# పండుగలా సాగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్లు అందజేసిన నులుకుర్తి వెంకటేశ్వరరావు**

**పేదల జీవితాల్లో భరోసా నింపుతున్న కూటమి ప్రభుత్వం**

**కాకినాడ రూరల్, జూన్ 1 పెన్ పవర్:** కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. నియోజకవర్గ పరిధిలోని 42, 47వ డివిజన్లలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లిన ఆయన, పింఛన్లను వారి చేతులకు అందజేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా అండ

అనంతరం నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడమే ఎన్టీఆర్ భరోసా పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

పారదర్శకంగా పింఛన్ల పంపిణీ

గత ప్రభుత్వ పాలనతో పోలిస్తే ప్రస్తుతం పింఛన్ల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత మరింత పెరిగిందని ఆయన అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి నేరుగా పింఛన్ అందేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు.లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవు

ప్రభుత్వం పెంచిన పింఛన్ మొత్తాన్ని అందుకున్న వృద్ధులు, మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. పెరిగిన ఆర్థిక సాయం తమ కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ శ్రేణుల కృషిపై ప్రశంసలు

నియోజకవర్గ వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడంపై ప్రజలు ప్రశంసలు కురిపించారు.

ఈ కార్యక్రమంలో కొండా వినాయక్, ఎలగా లోవరాజు,మట్టా రాము, బల్లి రెడ్డి, కుడిపూడి రాము, కర్రి శంకర్, దొడ్డి రాము, బి. రాంబాబు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్డ్‌లో ఆల్ ఇండియా 217వ ర్యాంక్

- కరప గ్రామ యువకుడు చింతా సత్య శ్రీరామ్ ఘన విజయం
- జిల్లాకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచిన ప్రతిభావంతుడు



**కరప /కాకినాడ జూన్ 1 పెన్ పవర్:** కాకినాడ జిల్లా కరప గ్రామానికి చెందిన విద్యార్థి చింతా సత్య శ్రీరామ్ జేఈఈ (జేఈఈ) అడ్వాన్స్డ్ పరీక్షలో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 217వ ర్యాంక్ సాధించి గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీపడే ఈ ప్రతిష్ఠాత్మక పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించడం విశేషంగా నిలిచింది.శ్రీరామ్ జిల్లా సీపీఎస్ ఉద్యమ వ్యవస్థాపకుడు, ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర కార్యదర్శి, చేయూత సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు,ప్రస్తుతం కాజులూరు ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న చింతా నారాయణమూర్తి కుమారుడు.క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసమే విజయానికి పునాది

శ్రీరామ్ తన ప్రాథమిక విద్యను జి. వేమవరం శరణ్య కాన్సెప్ట్ స్కూల్‌లో 5వ తరగతి వరకు అభ్యసించాడు. అనంతరం కాకినాడ గంగరాజు నగర్‌లోని ఆదిత్య ఐఐటీ స్కూల్‌లో పదో తరగతి వరకు చదివాడు. ఇంటర్మీడియట్ విద్యను విజయవాడ గాయత్రి నగర్‌లోని వేదవ్యాస్ భవన్ క్యాంపస్‌లో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో పూర్తి చేశాడు.

చిన్నప్పటి నుంచే ఐఐటీలో ప్రవేశం సాధించాలనే లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ముందుకు సాగిన శ్రీరామ్, తన కృషి ఫలితంగా దేశ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకును కైవసం చేసుకున్నాడు.

గ్రామ యువతకు స్ఫూర్తిగా శ్రీరామ్

ఈ అరుదైన విజయంతో శ్రీరామ్‌ను ఆయన తల్లి పార్వతి, తాతయ్య సత్యనారాయణ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఘనంగా అభినందించారు. ఆయన సాధించిన విజయం కరప గ్రామ యువతకు మాత్రమే కాకుండా జిల్లా వ్యాప్తంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

పట్టుదల ఉంటే లక్ష్యం సాధ్యమే

జేఈఈ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా 217వ ర్యాంక్ సాధించడం ద్వారా చింతా సత్య శ్రీరామ్ తన ప్రతిభను చాటడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా కఠోర శ్రమ, సరైన ప్రణాళికతో జాతీయ స్థాయిలో విజయాలు సాధించగలరని నిరూపించాడని పలువురు అభిప్రాయపడ్డారు.శ్రీరామ్ భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తగా, సాంకేతిక నిపుణుడిగా ఎదగాలని గ్రామ ప్రజలు, విద్యావేత్తలు ఆకాంక్షించారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పంపిణీ చేసిన సానా సతీష్ బాబు

సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది



**కాకినాడ, జూన్ 1 పెన్ పవర్:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు రాజ్యసభ సభ్యులు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు సానా సతీష్ బాబు సోమవారం పెన్షన్లు పంపిణీ చేశారు.కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ రమణయ్య పేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్ మొత్తాలను అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని, లబ్ధిదారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించడంలో ఎన్టీఆర్ భరోసా పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పేరా బత్తుల రాజశేఖర్, కర్రీ పద్మశ్రీ మాజీ ఎమ్మెల్యేలు పిల్లి అనంతలక్ష్మి --సత్యనారాయణమూర్తి దంపతులు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, మేకా లక్ష్మణ్ మూర్తి, మాజీ కార్పొరేటర్ లోవబాబు తదితరులు పాల్గొన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదల పాలిట అభయ నేస్తం ఎన్టీఆర్ భరోసా - గుబ్బల మూర్తి



**కొత్తపేట, పెన్ పవర్, జూన్ 1:** పేద ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అభయహస్తంగా నిలుస్తోందని సీనియర్ టీడీపీ నాయకులు గుబ్బల మూర్తి అన్నారు. సోమవారం కొత్తపేట మూడో వార్డు కమ్మిరెడ్డిపాలెంలో సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి నెలా క్రమం తప్పకుండా తెల్లవారుజాము నుంచే పెన్షన్లు అందజేస్తోందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఈ పెన్షన్ జీవన భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు మేరకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.

## నాలుగు మండలాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా అంతరాయం

132 కేవీ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో వినియోగదారులు సహకరించాలి: ఏపీఈపీడీసీఎల్

**కాకినాడ, జూన్ 1, పెన్ పవర్:** ఏపీ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో 132 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో జూన్ 2 (మంగళవారం) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు.గొల్లపాలెం పరిధిలోని 132 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల కారణంగా కాజులూరు, కరప, తాళ్లరేవు, పెదపూడి మండలాల్లోని సంపర సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు, పారిశ్రామిక సంస్థలు, ఆక్వా సర్వీసులకు అవసరాన్ని బట్టి విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని వెల్లడించారు.మరమ్మతు పనులను సురక్షితంగా,వేగంగా పూర్తి చేసేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టిందని,వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఏపీఈపీడీసీఎల్ కాకినాడ ఎలక్ట్రికల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో కోరారు.విద్యుత్ సరఫరా నిలిపివేత కారణంగా గృహ, వ్యవసాయ, ఆక్వా, పారిశ్రామిక రంగాల వినియోగదారులు తమ పనులను ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి రూ.20,348 విరాళం






**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 1:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని ప్రాచీన ప్రసిద్ధి గాంచిన శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన పథకానికి విరాళాలు అందజేశారు.

హైదరాబాద్‌కు చెందిన ఎ. శ్రీనివాసమూర్తి--పద్మా సావిత్రి దంపతులు రూ.10,116, యోగానంద్--వెంకట ప్రత్యూష దంపతులు రూ.5,116, శ్రీకాంత్ శర్మ--దేవి చైతన్య దంపతులు రూ.5,116 చొప్పున మొత్తం రూ.20,348లను అన్నదాన పథకానికి విరాళంగా సమర్పించారు.

ఈ సందర్భంగా భక్తులు శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాలస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించగా, వేద పండితులు వెంకట హవదాని వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రంతో దాతలను సత్కరించారు.

పురుష రూపం ముందు భాగంలో, మోహిని రూపం వెనుక భాగంలో దర్శనమిచ్చే ఈ అరుదైన క్షేత్రానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి దివ్య దర్శనం చేసుకుంటున్నారు.

## రామచంద్రపురంలో జూన్ 4న మెగా జాబ్ మేళా

- ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు అవకాశం -- నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం



**రామచంద్రపురం, జూన్ 1 ,పెన్ పవర్:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 44వ జాబ్ మేళా ఈ నెల 4వ తేదీన రామచంద్రపురంలో జరగనుంది.కేవీఆర్ హాస్పిటల్ వెనుక ఉన్న ఉపాధి కార్యాలయంలో నిర్వహించే ఈ జాబ్ మేళాలో 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు పాల్గొనవచ్చని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు.ఈ జాబ్ మేళా ద్వారా శ్రీ సిటీ, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాల్లోని ప్రముఖ కంపెనీలైన డైకిన్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, బ్లింకిట్, ఈపాక్, రాయల్ ఎన్ఫీల్డ్, ఏజీ ఇండస్ట్రీస్, ఎన్ఎస్ఎస్ఐ తదితర సంస్థల్లో వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వేతనం.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వేతనంతో పాటు పీఎఫ్,ఈఎస్ఐ, భోజనం,రవాణా,వసతి వంటి సౌకర్యాలు ఆయా కంపెనీల నిబంధనల ప్రకారం అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటాతో హాజరు కావాలని కోరారు.మరిన్ని వివరాల కోసం 7075704852, 7075904852 నంబర్లలో సంప్రదించవచ్చని మంత్రి కార్యాలయం వెల్లడించింది.

## ఉపాధి హామీ పనుల్లో శ్రామికులకు తప్పిన గండం

-రెండు రక్త పింజరి పాములు కొట్టి చంపిన శ్రామికులు





**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 01:**కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో శ్రామికులకు రెండు రక్త పింజరి పాములు ఎదురయ్యాయి. సుమారు 12 అడుగుల పెద్ద రక్తపింజర్లు హల్ చల్ చేయడంతో ఉపాధి శ్రామికులు భయాందోళనకు గురయ్యారు. ఉదయం పని చేస్తున్న సమయంలో కాలువలోకి దిగేందుకు వెళ్ళారు. రెండు రక్త పింజరి పాములు ఎదురుపడ్డాయి.దీంతో కొంతసేపటికి భయపడినప్పటికీ కర్రలతో కొట్టి వాటిని హతమార్చారు.దీంతో టెక్నికల్ అసిస్టెంట్ సునీత కరణం బూరయ్య,కాసా సంతోష్,పసల రాంబాబు ఉపయోగించుకున్నారు పలువురు ఉపాధి శ్రామికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్, ఎం సునీత.

- ఉపాధి శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేసిన టిడిపి నాయకులు.





**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 01:**కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను టెక్నికల్ అసిస్టెంట్,ఎం సునీత సోమవారం పరిశీలించారు. శ్రామికుల మస్తనుర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు కాలువ పనులు కు గాను193 మంది శ్రామికులు పనిచేసి కొలతల ప్రకారం వేతనాలు పొందాలన్నారు. అనంతరం గ్రామ టిడిపి నాయకులు కరణం బూరయ్య,గ్రామ టిడిపి అధ్యక్షుడు పసల రాంబాబు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. శ్రామికుల అందరికీ మజ్జిగ పంపిణీ చేసారు. మండుతున్న ఎండలకు దాహార్తి తీర్చేం దుకు ఎంతో దోహదపడుతుందన్నారు.

## శంఖవరం గ్రామ కంఠం పాత హాస్పిటల్ లో 53 కొబ్బరిచెట్టు నుండి వచ్చే ఆదాయం ఏమైంది....

- సామాజిక కార్యకర్త లు డిమాండ్



**శంఖవరం పెన్ పవర్ జూన్ 01:-** శంఖవరంలో గ్రామం కంఠం సర్వేనెంబరు 124 నందు పాత హాస్పిటల్ నందు గల 53 కొబ్బరిచెట్టు నుండి వచ్చే ఆదాయం 1989 నుండి ఇప్పటి వరకు ఏమైంది.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో మండల కేంద్రమైన శంఖవరం గ్రామ కంఠం భూమి రెవెన్యూ సర్వే నెంబర్ 124 ప్రభుత్వం భూమి నందు గల 53 కొబ్బరిచెట్ల ఆదాయం 1989 నుండి నేటి వరకు శంఖవరం గ్రామ పంచాయతీ అకౌంట్లో జమ్మ కావడం లేదు. ప్రభుత్వం గ్రామకంఠం లో భూమి 124 సర్వే నెంబర్ నందు పాత హస్పటల్ భూమి నందు 53 కొబ్బరిచెట్లు ఆదాయం ఎవరు కాజేస్తూన్నారు. ప్రైవేటు వ్యక్తులు 53 కొబ్బరి చెట్లు కొబ్బరికాయలు తీసుకుంటున్నారని ప్రజల. పిర్యాదు చేయుచున్నారు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు,మండల స్ధాయి రెవెన్యూ అధికారులు దీనిపై దర్యాప్తు జరిపి తక్షణం 124 సర్వే నెంబర్ నందు గల పాత హస్పటల్ స్థలములో గల 53 కొబ్బరిచెట్టుల నుండి కొబ్బరికాయలు తీసుకొనుటకు బహిరంగవేలం నిర్వహించి శంఖవరం పంచాయతీ ఆదాయంలో జమ చేయమని కోరుతూ శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మేకల కృష్ణ,మాజీ సర్పంచ్ పగడాల మెహన

సన్యాసిరావు(బాబ్జి),

బొమ్మిడి సత్యనారాయణ,

పర్వత రామకృష్ణ, పైన పేర్కొన్న సామాజిక సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. మరియు స్పీడ్ పోస్టు విత్ ఎకనాజ్మెంట్ ద్వారా కూడా పిర్యాదు చేయడం జరిగినది అన్ని అన్నారు.

తహశీల్దారు శంఖవరం మా పిర్యాదును తిరస్కరించారు ఇది మాకు సంబంధం లేదని మేము ఫిర్యాదు తీసుకోలేమని మావద్ద నుండి పిర్యాదు తీసుకోలేదు. మండల అభివృద్ధి అధికారి శంఖవరం ముఖ్యమంత్రి పర్యటనలొ ఉన్నారు. శంఖవరం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారిణి అందుబాటులో లేరు,జిల్లాస్ధాయి అధికారుల సమావేశంలో పాల్గొనుటకు కాకినాడ వెళ్ళారు అన్ని అన్నారు.సదర విషయాన్ని పత్రిక విలేకరులు కూడా విచారణ జరిపి శంఖవరం గ్రామ పంచాయతీ ఆదాయం ఏవిధంగా దుర్వినియోగం చేస్తూన్నారో వైనంను బహ్యా ప్రపంచానికి తమ కలం ద్వారా తెలియజేయవలసినదిగా కొరిప్రార్ధిస్తూన్నాను.

1989 నుండి నేటి వరకు 53 కొబ్బరి చెట్ల పలసాయం డబ్బులు ఎక్కడ ఉన్నాయనేది శంఖవరం గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ఈసందర్భంగా మేకల కృష్ణ గ్రామపంచాయితీ కార్యదర్శిని డిమాండ్ చేశారు.వ్యక్తులపై ఆరోపణలు చేయడం కన్నా వ్యవస్థలో మార్పు తీసుకొనిరావాలనే మా ప్రయత్నాలకు మీ సహకారం ఎంతైనా ఉందని అన్నారు. ఈ విషయం ని బాహ్య ప్రపంచానికి తెలియజేయవలసినదిగా చెయ్యాలని అన్నారు.

# ఎరువుల పంపిణీలో పారదర్శకతకు కొత్త క్యూఆర్ కోడ్ విధానం



**రిటైలర్లు, సహకార సంఘాల ప్రతినిధులకు వ్యవసాయ శాఖ శిక్షణ**

**కాజులూరు, జూన్ 1 పెన్ పవర్:** రైతులకు ఎరువుల సరఫరాను మరింత పారదర్శకంగా, సులభతరంగా మరియు రైతు కేంద్రితంగా మార్చేందుకు వ్యవసాయ శాఖ చేపడుతున్న నూతన క్యూఆర్ కోడ్ ఆధారిత పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) వ్యవస్థపై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల ప్రతినిధులు, ఎరువుల రిటైలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ మాట్లాడుతూ, రైతులు ముందుగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకున్న అనంతరం అందించే క్యూఆర్ కోడ్ లేదా బుకింగ్ ఐడీ ఆధారంగా ఎరువులను పొందవచ్చని వివరించారు. ఈ కొత్త విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు.ఆధార్, బయోమెట్రిక్, ఓటిపితో ధృవీకరణ.

శిక్షణ కార్యక్రమంలో భాగంగా పీఓఎస్ యంత్రాల ద్వారా క్యూఆర్ కోడ్ స్కానింగ్, ఆధార్ ఆధారిత ధృవీకరణ, బయోమెట్రిక్ నమోదు, ఒటిపి ఆధారిత అనుమతి, స్టాక్ నిర్వహణ, విక్రయాల నమోదు ప్రక్రియలను ప్రదర్శించారు. రైతులు స్వయంగా లేదా వారి అధీకృత ప్రతినిధుల ద్వారా ఎరువులను పొందే విధానాన్ని కూడా వివరించారు.

**అవకతవకలకు అడ్డుకట్ట**

కొత్త వ్యవస్థ అమలుతో ఎరువుల పంపిణీలో జరిగే అవకతవకలను నివారించడం, రైతులకు సకాలంలో ఎరువులు అందించడం, లావాదేవీలను సమర్థవంతంగా పర్యవేక్షించడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. దీంతో రైతులకు పారదర్శకమైన సేవలు అందడంతో పాటు ఎరువుల లభ్యతపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.రైతులకు మెరుగైన సేవలందించేందుకు సిద్ధం అన్నారు.ఈ శిక్షణలో పాల్గొన్న సహకార సంఘాల ప్రతినిధులు, ఎరువుల రిటైలర్లు నూతన వ్యవస్థపై తమ సందేహాలను నివృత్తి చేసుకొని రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సాంకేతిక నిపుణులు, సహకార సంఘాల ప్రతినిధులు, ఎరువుల వ్యాపారులు పాల్గొన్నారు.

## చినిమిల్లి వెంకటరాయుడు కుటుంబానికి ముద్రగడ గిరిబాబు పరామర్శ



**కిర్లంపూడి,పెన్ పవర్,జూన్ 01:**పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు కుటుంబాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు సోమవారం పరామర్శించారు. చినిమిల్లి వెంకటరాయుడు సోదరులు,చినిమిల్లి రామ వెంకట వీరాస్వామినాయుడు ఇటీవల కాలంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు భీమవరంలోని చినిమిల్లి వెంకట రాయుడు నివాసానికి వెళ్ళి రాయుడుతోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాడ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన వెంట వైసీసీ నాయకులు తోట రామకృష్ణ, గౌతు స్వామి తదితరులు ఉన్నారు.

## బుల్లియ్యరేవు పంట కాలువ గట్టు తరలింపుపై ఉద్రిక్తత.. ప్రజల నిరసన



**ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఇరిగేషన్ అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆవేదన**

**ఆత్రేయపురం, పెన్ పవర్ జూన్ 1:** ర్యాలి గ్రామ శివారులోని బుల్లియ్యరేవు పంట కాలువ గట్టు తరలింపు పనులను స్థానికులు అడ్డుకున్నారు. గట్టు తొలగింపు వల్ల తమ నివాసాలు, పరిసర ప్రాంతాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ పనులను నిలిపివేశారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, సమస్యను ప్రజల కోణంలో పరిశీలించి పరిష్కరించాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు తమ అభ్యంతరాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా ఆత్రేయపురం ఇరిగేషన్ ఏఈ సాయిరామ్ మాధవ్ ప్రజల తరపున కాకుండా మట్టి మాఫియాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

గట్టు తరలింపు వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటో అధికారులు స్పష్టత ఇవ్వాలని, ప్రజలకు నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పనులను కొనసాగించనివ్వబోమని హెచ్చరించారు.ఈ ఘటనతో ప్రాంతంలో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా, అధికారులు ప్రజలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



## చామవరం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

'పేదల సేవలో' కార్యక్రమానికి ఘన స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, అధికారులు







**కాకినాడ/తుని, జూన్ 1 (పెన్ పవర్):** పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉదయం హెలికాప్టర్ ద్వారా కాకినాడ జిల్లా తుని మండలం చామవరం గ్రామానికి చేరుకున్నారు. చామవరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.ముఖ్యమంత్రికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మరియు కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి. నారాయణ, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ స్వాగతం పలికారు.అదేవిధంగా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, సీఎం పర్యటన కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కౌడా చైర్మన్ తలాటం నాగ వెంకట సత్యనారాయణ, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ తదితరులు ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏలూరు జోన్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక సమావేశం, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# కాకినాడ జిల్లా అభివృద్ధికి సీఎం పర్యటన దోహదం






- 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రికి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు
- కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ/తుని, జూన్ 1 ,పెన్ పవర్:** తుని మండలం చామవరం గ్రామంలో సోమవారం నిర్వహించిన "పేదల సేవలో" కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనడం పట్ల జిల్లా ప్రజల తరపున జిల్లా కలెక్టర్ ఎన్. హరేంధిర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి స్వాగతం పలికిన కలెక్టర్ మాట్లాడుతూ, కాకినాడ జిల్లాలో ప్రతి నెలా సుమారు 2.71 లక్షల మంది లబ్ధిదారులకు రూ.118 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తుని నియోజకవర్గంలో 37 వేల మంది లబ్ధిదారులకు రూ.16 కోట్ల మేర పింఛన్లు అందజేస్తుండగా, చామవరం గ్రామంలోనే 394 మంది ప్రతి నెల రూ.17 లక్షల పింఛన్ లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు.

జిల్లాలో వివిధ శాఖల ద్వారా అందిస్తున్న పౌర సేవలపై ప్రజల సానుకూల అభిప్రాయం (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్) 80 శాతానికి పైగా నమోదైందని, ప్రజల భాగస్వామ్యంతో కాకినాడ జిల్లాను రాష్ట్ర అభివృద్ధిలో కీలక జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

**పేదల జీవితాల్లో భరోసా నింపుతున్న ప్రభుత్వం**

**ఎమ్మెల్యే యనమల దివ్య**

తుని ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ, పేదల సేవలో కార్యక్రమం కోసం ముఖ్యమంత్రి చామవరం రావడం తుని నియోజకవర్గంపై ఆయనకున్న ప్రత్యేక అభిమానానికి నిదర్శనమని అన్నారు. పెంచిన పింఛన్లను ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దే అందిస్తూ ప్రభుత్వం పేదల జీవితాల్లో భరోసా నింపుతోందని తెలిపారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగుతున్నాయని, అభివృద్ధి ద్వారా సృష్టించిన సంపదను పేదల సంక్షేమానికి వినియోగించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**కాకినాడ జిల్లాకు వేల కోట్ల అభివృద్ధి పనులు**

**ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్**

కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కాకినాడ జిల్లాలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

ఐఐఎఫ్టీ, పోర్టు ఆధునీకరణ, హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, అమృత్ భారత్ రైల్వే స్టేషన్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, భారతమాల రహదారి ప్రాజెక్టులు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో వేగంగా అమలవుతున్నాయని చెప్పారు.

అదేవిధంగా అన్నవరం--బాపట్ల కోస్టల్ రైల్వే కారిడార్ అభివృద్ధిని పరిశీలించి ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.







**తుని/కాకినాడ , పెన్ పవర్ జూన్ 1: చామవరం ప్రజా వేదికకు హాజరైన టిడిపి అభిమానులు, ప్రజలు**



# ఏలేశ్వరం మండలంలో పెన్షన్ల పంపిణీ లో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులు.

**ఏలేశ్వరం, పెన్ పవర్ , జూన్ 1:** మండల పరిధిలో ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు.

మండల పరిధి పెద్దనాపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వృద్ధాప్య, వితంతు పెన్షన్లు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు చొప్పున అందిస్తున్నామని తెలిపారు. 1వ తేదీ ఉదయం 10 గంటలలోపు గ్రామాల్లో పెన్షన్ పంపిణీ పూర్తి చేసేలా అధికారులు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుంకర సత్తిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త యర్రవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఒక స్పౌజ్ పెన్షన్ కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, ఆకుల నాని, గంగిరెడ్ల చిన్నా, బండారు సూరిబాబు, కోన సూరిబాబు, ఉగ్గిన సతీష్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సి.రాయవరంలో ఇంటింటికీ పెన్షన్ల పంపిణీ: మండల పరిధి సి.రాయవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో నాయకులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలివెల శ్రీనివాస్, ఈపి రాజు, పోతుల లోవబాబు, ఉమ్మి రవణ, దేవరరాజు, ఈపి ప్రసాద్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



లింగంపర్తిలో నూతన పెన్షన్ల పంపిణీ:మండల పరిధి లింగంపర్తి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద నూతనంగా మంజూరైన వితంతు, వికలాంగ, వృద్ధాప్య పింఛన్లను మండల టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ జ్యోతుల పెదబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెంటకోట శ్రీధర్, చిక్కాల లక్ష్మణరావు, నూకతటి ఈశ్వరుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నా మని జ్యోతుల పెదబాబు తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి...

**యువత ను మొబైల్ ఫోన్ లకు దూరం పెట్టొచ్చు.**

**అల్లవరం, పెన్ పవర్,జూన్ 01:**అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం బీవీసీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో జరిగిన అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ కొన్ని రోజులు క్రితం నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ లీగ్ లో నాలుగు జట్లు పాల్గొనటం జరిగిందీ. ఫైనల్ మ్యాచ్ విన్నర్స్ గా మహిపాల స్ట్రీట్ బాయ్స్ ,రన్నర్స్ గా ఏ జి పి బాయ్స్ నిలవటం జరిగింది .ఈ లీగ్ కి ముఖ్య అతిథిగా కొనుకు రమేష్ (బాబీ) పాల్గొని బహుమతులు ప్రదానోత్సవం చేశారు. ఈ క్రికెట్ లీగ్ ను స్థానికుడు,యువకుడు ఓఎన్జిసి డి ఆర్ కంపెనీ ఉద్యోగస్తుడు బొంతు షణ్ముఖ నాథ్ నిర్వహించటం జరిగింది. ఈ నిర్వహణకు తోడుగా ఓడలరేవు యువత పోతుల అంజనీ కుమార్, పోతుల అశోక్, పోతుల రమణ, పోతుల సునీల్, రొక్కాల హరీష్, పోతుల శ్రీను, కలిగితి శామ్యూల్ రాజ్ , భూపతి సతీష్, చెల్లి నాగేంద్ర, పోతుల రాజేష్, గొర్ల వెంకటేష్ మేనేజ్మెంట్ కి సహరించి విజయవంతం చెయ్యటంలో సహకరించటం జరిగింది .ఈ లీగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రస్తుతం యువత సెల్ ఫోన్ లతో టైమ్ పాస్ చేస్తున్న ప్రస్తుత పరిస్థితులలో వారికి క్రీడలపై అవగాహన కల్పించి వారిలో ఉన్న క్రీడా నైపుణ్యం వెలికితియ్యటమే ఈ టోర్నమెంట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని కొనుకు రమేష్ మరియు మేనేజ్మెంట్ తెలిపారు. ఈ టోర్నమెంట్ కి సహకరించన ప్రతీ ఒక్కరికీ మేనేజ్మెంట్ ధన్యవాదములు తెలియజేశారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సీనియర్ వైసిపి నేత అంబటి రాంబాబుని కలిసిన ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 01:** మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబును ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు భీమవరం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు నివాసంలో కలిశారు.ముద్రగడ గిరిబాబుతో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు ఆత్మీయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులంతా కలసి ప్రస్తుత రాజకీయ పరిణామాలతోపాటు పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు.

## డెంగ్యూ నిర్మూలనకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి

- ఆత్రేయపురం పీహెచ్‌సీ పరిధిలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలకు శ్రీకారం






**ఆత్రేయపురం, పెన్ పవర్ జూన్ 1**:డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆత్రేయపురం పీహెచ్‌సీ పరిధిలో సోమవారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలను ప్రారంభించారు. "ఇప్పుడు సాధించగలం... ఇప్పుడు మనం తప్పక సాధించాలి" అనే నినాదంతో జూన్ 1 నుంచి 30 వరకు నెల రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.మాసోత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామంలో ర్యాలీలు, అవగాహన సదస్సులు, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా "చెక్ -- క్లీన్ -- కవర్" కార్యక్రమం ద్వారా దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. సౌమ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి. అరుణ కుమారి, రావులపాలెం మలేరియా సబ్ యూనిట్ అధికారి చిటికెన వెంకటేశ్వరరావు, ఊబలంక వైద్యాధికారి డాక్టర్ హసీనా, డాక్టర్ శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్లు, మలేరియా సబ్ యూనిట్ వైద్య సహాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.డెంగ్యూ వ్యాధి నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులు సూచించారు.

# అటవీ భూములుడిజిటైజ్ కార్యక్రమం



**ఏలూరు, జూన్, 1 :** అటవీ భూములు మరియు అటవీ-వంటి ప్రాంతాలను గుర్తించి, డిజిటైజ్ చేసి, జియో-రిఫరెన్స్ చేయడం, నోటిఫైడ్ అడవులు తదితర అంశాలపై రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జిల్లా అటవీ శాఖాధికారులతో సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అన్-నోటిఫైడ్ అడవులు, ఆక్రమణల ప్రాంతాలు, క్షీణించిన మరియు చెట్లు లేని భూములు, మరియు ప్రభుత్వ అలాగే ప్రైవేట్ తోటల పెంపకంపై డేటా సేకరణ,ప్రభుత్వ రికార్డులతో సహా ప్రభుత్వ రికార్డులలో అడవులుగా నమోదు చేయబడిన భూములు, గెజిట్ నోటిఫికేషన్లు, బ్లాక్ మ్యాప్‌లు మరియు కె ఎం.ఎల్ లేయర్‌లను ఉపయోగించి అటవీ బ్లాక్‌ల డిజిటైజేషన్ జియో-రిఫరెన్సింగ్‌తో పాటు, క్షేత్రస్థాయి ధృవీకరణ, తదితర అంశాలపై కలెక్టర్లు, డిఎఫ్ఓ లతో సమీక్షించారు.ఏలూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా అటవీ శాఖాధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**శక్తి యాప్‌ను ప్రతి మహిళ వినియోగించుకోవాలి**

**గంగవరం ఎస్సై వెంకయ్య**



**గంగవరం, పెన్ పవర్, జూన్ 1 :** మహిళల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మహిళ శక్తి యాప్‌ను వినియోగించుకొని అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని గంగవరం ఎస్సై వెంకయ్య సూచించారు.గంగవరం మండలం మోహనపురం గ్రామంలో మహిళా భద్రత, శక్తి యాప్ నమోదు, బాల్య వివాహాల నిరోధం, పోక్సో చట్టం, రహదారి భద్రతా చర్యలు, హెల్మెట్ వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని అన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.చిన్నారులపై లైంగిక నేరాలను అరికట్టేందుకు పోక్సో చట్టం అమలులో ఉందని, పిల్లల రక్షణ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలకు మంచి స్పర్శ, చెడు స్పర్శల గురించి అవగాహన కల్పించాలని చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.శక్తి యాప్ ద్వారా మహిళలు అత్యవసర సమయంలో వెంటనే పోలీసు సహాయం పొందవచ్చని, ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను నమోదు చేసుకోవాలని ఎస్సై వెంకయ్య పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు

# ఐఐటీ లో సత్తా చాటిన రైతు బిడ్డ



**గంగవరం, పెన్ పవర్ ,జూన్ 1:**గంగవరం మండలం కుమరంగొంది గ్రామానికి చెందిన కుంజం శ్రీలత ఐఐటీ లో సత్తా చాటింది.ఆల్ ఇండియా ఎస్టీ విభాగం లో 865 ర్యాంక్ కైవసం చేసుకుందని రంపచోడవరం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న సోమవారం తెలిపారు. తండ్రి చిన్నాలదొర, తల్లి రాజమ్మ వ్యవసాయం చేస్తున్నారు. తమ బిడ్డ ఐఐటీ సీటు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, అధ్యాపకులు విద్యార్థినిని అభినందించారు.

# ఆదిత్య లో నిర్మాణ ప్రాజెక్టు ప్రణాళిక, రూపకల్పన, నాణ్యత నియంత్రణ మరియు నిర్మాణ

**మూల్యాంకనంపై ఐదు రోజుల జాతీయ శిక్షణ కార్యక్రమం ప్రారంభం**



**గండేపల్లి, పెన్ పవర్, జూన్ 1:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్ , కాకినాడ సెంటర్ మరియు అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (ఇండియా) కాకినాడ సెంటర్ సహకారంతో "నిర్మాణ ప్రాజెక్టు ల ప్రణాళిక, రూపకల్పన, నాణ్యత నియంత్రణ మరియు నిర్మాణ మూల్యాంకనానికి సంబంధించిన ఆచరణాత్మక విధానాలు" అనే అంశం పై ఐదు రోజుల ఆన్‌లైన్ స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అధ్యాపకులు, ప్రాక్టీసింగ్ ఇంజినీర్లు, పరిశోధక విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విశేషంగా, బంగ్లాదేశ్ నుంచి కూడా పాల్గొనేవారు నమోదు చేసుకోవడం ద్వారా ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.కార్యక్రమ ప్రారంభ సమావేశంలో ఆదిత్య యూనివర్సిటీ ప్రో వైస్-చాన్సలర్ (ఇంజినీరింగ్ ఓ సైన్సెస్) డా. ఎ. రమేష్ పాల్గొని, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు మరియు వృత్తి నిపుణుల ప్రాయోగిక జ్ఞానాన్ని, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం లో పరిశ్రమ ఆధారిత శిక్షణ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు.సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. బి. రామ్మోహన్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ, పాల్గొనేవారిని స్వాగతించి, విద్యా రంగం మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కాకినాడ సెంటర్ చైర్మన్ దుర్గాప్రసాద్ సభకు స్వాగతం పలికి, విద్యా సంస్థలు, పరిశ్రమలు, కన్సల్టెన్సీ సంస్థలు మరియు ప్రభుత్వ విభాగాల నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి జ్ఞానాన్ని పంచుకునే అవకాశం కల్పించిన ఆదిత్య యూనివర్సిటీ ప్రయత్నాలను అభినందించారు.కార్యక్రమ సమన్వయకర్త డా. సి. నాగ ధీరజ్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం మాట్లాడుతూ, ఈ స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ప్రణాళికలు దాదాపు రెండు నెలల క్రితం ప్రారంభమయ్యాయని, ఆధునిక నిర్మాణ పద్ధతులు పై పాల్గొనేవారికి ఆచరణాత్మక అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ విద్యాసంస్థలు మరియు సంస్థల నుండి 77 మంది పాల్గొనేవారు నమోదు చేసుకున్నారు అని వెల్లడించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో భవన నిర్మాణ నియమాలు మరియు నిబంధనలు, సైట్ ఇన్వెస్టిగేషన్స్, మట్టి మరియు పునాది ఇంజనీరింగ్, లోతైన తవ్వకాలు, జూూదీూ మోడలింగ్, నిర్మాణం రూపకల్పన, నాణ్యత నియంత్రణ, నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్, ఆధునిక నిర్మాణ పదార్థాలు మరియు ఇప్పటికే ఉన్న నిర్మాణం మూల్యాంకనం వంటి విభిన్న అంశాలపై శిక్షణ అందించబడుతుంది. ప్రముఖ సంస్థలు మరియు విద్యాసంస్థలకు చెందిన నిపుణులు ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు అందిస్తున్నారు.ఈ శిక్షణా కార్యక్రమం ఆధునిక నిర్మాణ సాంకేతికతల పై విలువైన అవగాహనను అందించడమే కాకుండా, సివిల్ ఇంజనీరింగ్ రంగంలో విద్యా-పరిశ్రమల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది అని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు దృష్టి పెట్టాలి.

**కిర్లంపూడి మండలం బిజెపి కార్యవర్గ సమావేశంలో దాట్ల కృష్ణ వర్మ.**





**కిర్లంపూడి,పెన్ పవర్, జూన్ 01:** గ్రామస్థాయి నుండి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణవర్మ అన్నారు. సోమవారం కిర్లంపూడి మండలం రామకృష్ణాపురం గ్రామంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కోనేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజుబాబు అధ్యక్షతన మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దాట్ల కృష్ణవర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలతో,కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో,నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ బిజెపి నాయకులు కానీ,కార్యకర్తలు కానీ ఏ విధమైన సమస్య ఉన్న మండల బిజెపి అధ్యక్షులు రాజబాబు దృష్టికి తీసుకువెళితే ఆ సమస్యను అధికారుల దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తారన్నారు.మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియపరచి, ఈ పథకాలు అందరికీ కూడా అందేలా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, అల్లు శివరామ కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్,ఐ వి వి సత్యనారాయణమూర్తి,జిల్లామోర్చా ఉపాధ్యక్షులు కంటా కాశీ విశ్వనాథం, జిల్లా కిషాన్ మోర్చా కార్యదర్శి, దొడ్డా అప్పారావు, జిల్లా ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శరకణం కన్నారావు, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తణుకు మంగతాయారు,పెంటకోట సత్యనారాయణ,నైదాన రవి, ఈసరపు శివ, రామకృష్ణాపురం శ్రీను, గొడే ఏసుబాబు,గోడే లక్ష్మి, మారిశెట్టి త్రిమూర్తులు, రాపేటి కోటేశ్వరరావు, భీమనాదుల వీరబాబు, జలసూత్రపు శ్రీను, బుద్ధ సత్యనారాయణ, ఆడారి రామచంద్ర రావు, పెదగాడి లోవరాజు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూరప్పగూడెం చెరువులో అపరిశుభ్రత

**-చెరువులో నిండుకున్న నీళ్లు**

**ఏలూరు జూన్ 1 పెన్‌పవర్ :** వేసవిలో గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉపయోగించే తాగునీటి చెరువులో నాచుతోఅపరిశుభ్రత నెలకొంది.వేసవిలో తాగు నీటి ఇబ్బదులు తలెత్తకుండా నీటితో నింపాల్సిన చెరువులో గ్రామ అవసరాలకు సరిపడా గ్రామ పంచాయితీ అధికారలు నింపకపోవడంతో నీటి ఎద్దడి ఏర్పడి తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవలసి పస్తోందోనని ఉంగుటూరు నియోజక వర్గం భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామస్తులు ఆందోళనకు గురువుతున్నారు.మరో పక్క తాగునీటి సరఫరా చేసే ఓహెచ్ ఆర్ వద్ద నీటిని నింపిన తరువాత ఓహెచ్ ఆర్ పై నుండి నీరు కిందకు జారి అపరిశుభ్రతతో నిండుకున్న సంచాయితీ సిబ్బంది పర్యవేక్షణ లేక పోవడంతో నీరు కలుషితమై కుళాయిల నుండి వచ్చే తాగునీరు మురికిగానూ,మలినాలతో కూడిన నీరు సరఫరా అవుతుందని మహిళలు వాపోతున్నారు.చెరువులో నీరు అడుగంటినా సంచాయితీ సిబ్బంది మాత్రం ఇంకా తాగునీరు నెల రోజుల వరకు సరఫరాకు వినియోగిస్తామని చెబుతున్నారు.పంచాయితీ అధికారులు చర్యలు తీసుకుని చెరువులోని అపరిశుభ్రతను తొలగించి చెరువును శుభ్రం చేసి వాల్వుల్లో అపరిశుభ్రతను తొలగించి,గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పురుషోత్తపట్నం దేవాదాయ భూముల సమస్యలపై ప్రత్యేక కమిటీ




**పది రోజుల్లో సమీక్ష సమావేశం నిర్వహిస్తాం**

**చింతూరు సబ్ కలెక్టర్**

**చింతూరు, పెన్ పవర్, జూన్ 1:**ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామ పరిధిలో ఉన్న దేవాదాయ శాఖ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై చింతూరులో కీలక సమావేశం జరిగింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఎండోమెంట్స్ అధికారి (ఈఓ) ప్రాజెక్టు అధికారి చింతూరు సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి భూములకు సంబంధించిన వివిధ అంశాలపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖకు చెందిన భూముల్లో కొన్ని ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు వెలసినట్లు, భూముల యాజమాన్యం, పరిరక్షణ నిర్వహణకు సంబంధించిన పలు భూవివాదాలు ఉన్నట్లు ఈఓ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ దేవాదాయ శాఖ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. భూములకు సంబంధించిన అన్ని సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా శాంతియుత వాతావరణంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకోసం రెవెన్యూ, ఎండోమెంట్స్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీని రాబోయే పది రోజుల్లో ఏర్పాటు చేసి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమస్యలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే స్థానిక ప్రజలు, సంబంధిత వర్గాలు, దేవాదాయ శాఖ ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పరస్పర సహకారంతో భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# వారపు సంతలో వాహనాల జోరు



**వై.రామవరం, పెన్ పవర్, జూన్ 1 :** మండల కేంద్రమైన వైరామవరంలో సోమవారం జరిగిన వారపు సంతలో వాహనాల జోరుతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

అసలే ఇరుకైన రహదారి, ఇరువైపులా సంత దుకాణాలు ద్విచక్ర వాహనం వెళితేనే ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉంటాయని కొనుగోలుదారులు అంటున్నారు. అటువంటి పరిస్థితులలో ఎదురెదురుగా ట్రాక్టర్, ఆటో ప్రయాణికులతో వస్తుంటే ట్రాఫిక్ స్తంభించిపోయిందని పలువురు తెలిపారు. రెండు వాహనదారులు కొంతసేపు ఘర్షణకు దిగడంతో వాతావరణం వేడెక్కిందని అంటున్నారు. అటుగా అడ్డతీగల సీఐ, పోలీసులు రావడంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగిందని తెలిపారు. ఏది ఏమైనా వారపు సొంత రోజున భారీ వాహనాలు మార్కెట్ లోపలకు అనుమతించకుండా చూడవలసిన బాధ్యత అధికారులపైందని పలువురు కోరుతున్నారు.